నైతిక విలువలు మరచిపోయిన సమాజంలో ఓ మంచిమనసు పడిన ఆవేదన?

పెద్దకథ

# మనసు వేదం

ఎం.లక్ష్మణ్ కథ

వీధి దీపాలు అపుడే వెలిగాయి.


సాయంత్రం ఆరు గంటలు దాటిందేమో వేసవి కాలం ఎండ తగ్గిపోయి చల్లని గాలులు వీచసాగాయి.

వీధిలో కూర్చున్న 'అనంతయ్యగారు' పిలిచారు "ఒరేయ్ కిష్టుడూ! ఆ చుట్టల డబ్బా ఇలా పట్రూరా!" అని.

మనవడ్ని పిలిచాక అనంతయ్యగారు తన పడక కుర్చీలోనే కాళ్లు చాపుకుని విశ్రాంతిగా పడుకున్నారు.

వృద్ధాప్యం పైన బడడంతో ఎక్కడికీ కదలలేని పరిస్థితుల్లో వున్నా ఆ ఇంట్లోనే అటూ ఇటూ తిరుగుతూ చిన్న చిన్న పనులు చేసి పెట్టేవారాయన. రెండు నెలల క్రితం భార్య చనిపోవడంతోనూ, పది రోజులు గడవకుండానే పక్షవాతం వచ్చి కాలు, చెయ్యి పడిపోవడంతోనూ ఆయన బ్రతుకు దుర్భరం అయిపోయింది. ఎక్కడికీ కదలలేక, ఏ పనీ చేసుకోలేక ఆయన ఎంతగా కుమిలిపోసాగాడో ఆ పరమాత్ముడికే తెలుసు. ఏ సహాయం కావాల్సినా ఎవర్నయినా అర్థించాల్సిందే! ఆఖరికి గ్లాసుడు మంచినీళ్లు కావాల్సి వచ్చినా ముంచుకుని తాగలేని పరిస్థితి. ప్రస్తుతం అనంతయ్యగారు కొడుకు నారాయణమూర్తి దగ్గరే వుంటున్నారు. నారాయణమూర్తి నోరులేని మనిషి. కోడలు పార్వతి మహా గడుసుది. కొడుక్కి పెళ్లయినకొత్తలో నోరులేని కొడుకుని కోడలు పార్వతి తెలివయినది బాగా చూసుకుంటుందని, కుటుంబాన్ని గుట్టుగా నడుపుకు పోగలదని ఆశించారు అనంతయ్యగారు.

కానీ ఆ మురిపెం అంతా అయిపోయి



ఇప్పుడాయన జీవితంలో నిరాశా నిస్పృహలు అలుముకున్నాయి. ''తన బాధ్యతను తను సరిగా నిర్వహిస్తేనే హక్కు పొందడానికి అర్హుడవుతాడనుకుని తన జీవితంలో కూడు కు పట్ల తన బాధ్యతలన్నీ సరిగ్గానే నిర్వహించాడు. కానీ హక్కు పొందడానికి అర్హుడవుతాడనుకుని తన జీవితంలో కూడుకుపట్ల తన బాధ్యతలన్నీ సరిగ్గానే నిర్వహించారు.

కానీ హక్కు పొందడానికి బాధ్యతా నిర్వహణ కాదు. నుదుటన అదృష్టం అనే రాత రాసుండాలని అనుభవపూర్వకంగా తెలుసుకున్నారాయన. అందుకే వృద్ధాప్యం మీద పడగానే ఆ ఇంటికీ తను బరువని గ్రహించారాయన. ఎక్కడికయినా పోయి బ్రతుకుదామనుకున్నా ఎక్కడికని వెడతాడు?

తనకు తెలుసుకున్నవాళ్లుకానీ, చుట్టపక్కాలుకానీ ఎవరూ లేరాయనకు. ఉన్నదల్లా ఒకేఒక్క కొడుకు. ఒకేఒక్క స్నేహితుడు.

ఊహ తెలిసినప్పటినుండి ఎవరికైనా సహాయం చేయడమే కానీ ఎవరినీ ఏ సహాయం అడగడం అనంతయ్యగారికి తెలియదు.

అలాంటిది కొడుకు ఇంట్లోనే తన పరిస్థితి దుర్భరం అయిపోతే ఆయన ఆ పరిస్థితిని జీర్ణం చేసుకోలేకపోతున్నారు.

తన పరిస్థితి చెప్పి కాస్త ఓదార్పు పొందేందుకు తనకు మిగిలినవాడల్లా ఒక్క స్నేహితుడు జగన్నాథం. చిన్నతనంమంచీ ఒకే ప్రాణంగా పెరిగారు. వారి వయసులాగే వారి మనసులుకూడా స్నేహంతో పెనవేసుకుపోయాయి. సుమారు అరవై ఏళ్ల పైబడ్డాకూడా రోజూ ఒకసారైనా కలుసుకుని కాసేపు మాట్లాడుకోకపోతే వారుండలేరు.

మనవడు కృష్ణుడ్ని మరోసారి పిలిచారాయన. "ఒరేయ్ కిష్టుడూ, ఆ చుట్టల డబ్బా ఇలా పట్టూరా నాన్నా!" అని.

అయిదు నిమిషాలు గడిచినా కిష్టుడు రాలేదు. మరోసారి పిలుద్దామనుకుని మానుకున్నారాయన. మనసులో అనుకున్నారు "ఎంత వెర్రివాడ్ని, పిలవగానే మనవడు రావడానికి, మంచానబడ్డ తండ్రిని బిడ్డలు కంటికి రెప్పల్లా చూసుకోవడానికి ఇదేమైనా నాటకమా? నిజ జీవితంకానీ!" అనుకుంటూ నెమ్మదిగా కదిలారాయన.

"తను చేసిన తప్పులనుంచి, లోపాలనుంచి భవిష్యత్తుకి పనికి వచ్చే పాఠాలు నేర్చుకోవడం వివేకవంతుల లక్షణం. కానీ తనకు భవిష్యత్తు ఏం వుంది కనుక ఇప్పుడు పాఠాలు నేర్చుకోవడానికి" అనుకుంటూ నెమ్మదిగా కాలూ, చెయ్యి కూడదీసుకుని ఈడ్చుకుంటూ ఇంట్లోకి నడిచారాయన. చుట్టల డబ్బా అందుకుని వెనుదిరిగి వీధిలోకి కదుల్తున్న ఆయనకు కోడలి మాటలు వినబడ్డాయి.

"ఏమోరా! నాయనా, ఇంకెంతకాలం పడుతుందో, మనం ఇంకా ఎంతకాలం ఈయనగారితో ఇలా వేగాలో అర్థం అవడం లేదు. మీ నాన్న చూస్తే ఒట్టి మొద్దు. ఎక్కడికైనా తీసుకెళ్లి ఏ ముసలాళ్ల సత్రంలోనైనా చేర్పించెయ్యమంటే వినడు! అయినా...

కోడలి మాటలు కొనసాగుతున్నాయి. మాటలు వింటూ ముందుకు నడుస్తున్న అనంతయ్యగారి కాలికి వీధి గడప తగిలి బోర్లా పడిపోయారు. వెంటనే 'అమ్మా' అంటూ అరిచారాయన.

పెద్ద శబ్దం అయింది. ఆయన చేతిలోని చుట్టల డబ్బా ఎగిరి దూరంగా పడింది. మూత ఊడిపోయి డబ్బాలోని ఒకే ఒక్క చుట్టముక్క బయటపడింది. కొడుకు ఇంకా ఇంటికి రాలేదని ఆయనకు తెలుసు. కనీసం కోడలైనా వచ్చి లేవదీస్తుందేమోనని ఎదురుచూసిన ఆయనకు నిరాశే ఎదురయింది. ఆ శబ్దం విని వీధిలోకి వచ్చింది కోడలు పార్వతి.

రాలేదురా! అమ్మాయి వుంది'' నిరాశగా అన్నారాయన. ఆయన మాటల్లో ''నీకు తెలిసీ ఎందుకు అడుగుతావురా?'' అన్న భావన నిండి వుంది.

తనుకూడా జేబులోంచి మరో చుట్ట తీసి వెలిగించుకున్నాక అదే అగ్గిపుల్లతో అనంతయ్యగారి చుట్టకి కూడా నిప్పు పెట్టాడు జగన్నాథం.

''ఒరేయ్ ! జగన్నాథం. నేను ఒంటరిగా మిగిలిపోతానేమోనని భయంగా వుందిరా!'' అన్నారు అనంతయ్యగారు చుట్ట వెలిగించుకున్నాక.

ఆ మాటకు ఏమీ సమాధానం చెప్పలేదు జగన్నాథం.

పడమరవైపు ఒదిగిపోయే తమ జీవితాలు ఇంక ఏవీ ఆశించకూడదని వారిద్దరికీ అర్థమయింది.

గడప తగిలి పడిపోవడంతో పెద్ద దెబ్బలు తగలకపోయినా మోకాలిమీదచర్మం కొట్టుకుపోయి నెత్తురు రాసాగింది అనంతయ్యగారికి.

చిరుగులున్న తన పంచిలోంచి చిన్న గుడ్డముక్క చింపుకుని జగన్నాథంచేత కట్టు కట్టించుకున్నారాయన. కట్టు కడుతూ అన్నాడు జగన్నాథం 'చూడరా విలువైన ఆలోచనలున్న మనిషి ఎప్పటికీ ఒంటరివాడు కాదురా!''

ఈలోగా దూరంనుంచి కొడుకు నారాయణమూర్తి సైకిల్ మీద రావడం కన్పించడంతో ఇద్దరూ ఏదో పిచ్చాపాటీ మాట్లాడుకోసాగారు అప్పటివరకు మాట్లాడిన సంభాషణను మారుస్తూ!

దగ్గరగా వచ్చాక కొడుకుని అడిగాడు ''ఏరా నారాయణా! ఆలస్యం అయింది!'' అని అనంతయ్యగారు.

సమాధానం ఏమీ చెప్పలేదు నారాయణ. ''ఆ'' అన్నాడు. అంతే!

సైకిల్ స్టాండ్ వేసి కారేజ్ కి వున్న సంచి తీసుకుని ఇంట్లోకి నడవసాగాడు.

''ఏరా చుట్టలేమైనా తెచ్చావా?''

వెనుకనుంచి తండ్రి పిలుపు వినబడి అన్నాడు నారాయణ ''లేదునాన్నా! మర్చిపోయాను''

తరువాత వెనక్కి తిరిగికూడా చూడకుండా లోపలకు వెళ్లిపోయాడతను.

జగన్నాథంతో అన్నాడు అనంతయ్యగారు ''పాపం! ఉదయంనుంచి ఒకటే పని చేసి వస్తాడు. మర్చిపోయి వుంటాడు!''

ఆయన మాటలింకా పూర్తికాలేదు. పక్కగదిలోంచి కొడుకు, కోడలు మాటలు వినిపించాయి. ''ఏయ్! ఇదిగో పూలు, జాకెట్ గుడ్డ! ఎక్కడా దొరకలేదు నువ్వడిగినరంగు జాకెట్ గుడ్డ. అయినా నువ్వు తెమ్మన్నావని గుర్తుంచుకుని ఊరిచివర వంతెన దగ్గరకు వెళ్లి మరీ తెచ్చాను!''

ఆ మాటలు విన్న జగన్నాథం, అనంతయ్యగారికేసి చూశాడు.

''ఎందుకురా వాడినింకా వెనకేసుకుని వస్తావు. వద్దికిందకి నలభై ఏళ్లొచ్చాయి. అయినా పెళ్లాం మాట కాదనకుండా చెపితే గుర్తుంచుకుని ఊరి చివరకు వెళ్లి మరీ కావల్సినవి తెచ్చాడు. తండ్రి అడిగిన చుట్టముక్కలు జ్ఞాపకం లేదంటే నమ్ముతావా? ఎంతయినా తప్పు మనదిరా! ఉన్న ఆస్తుల

మ్మి, పొలాలు అమ్మి, వాళ్ళు బాగుంటే చాలని ఎవడురా వాళ్ల బాగుగురించి మనని పాడవ్వమని చెప్పింది!'' నిష్ఠూరంగా అన్నాడు జగన్నాథం.

జవాబుగా పైకి ఏవీ మాట్లాడలేదు ఆయన. మనసులో అనుకున్నాడు. ''నేను క్రమశిక్షణగా పెంచడంలో లోపం వుంటే వాడు పాడు పాడైపోయేవాడేమో! కానీ ఇప్పుడు వాడిని క్రమశిక్షణలో పెంచడం అనే తప్పుపనిచేసి నేను క్షీణదశకు చేరుకున్నానేమో!''

ఈసారి ఆయన దృష్టి ఎదురుగా గోడకి వున్న ఆయన భార్య అన్నపూర్ణ ఫోటోమీదుంది. ఆ ఫోటో చూసేవాళ్లెవరికీ అది ఫోటోలా కనబడదు.


దాన్నిండా మట్టి, బూజులు దులిపేవాళ్లెవరూ లేరు వాటివి.

అనంతయ్యగారికి ఆ ఫోటోలోని అన్నపూర్ణ ఎప్పటిలా నవ్వుతూ కనబడడంలేదు.

ఇప్పుడు ఏడుస్తూ కనబడసాగింది. దూరంగా వున్న ఎవడో ముష్టివాడు పాడుకుంటూ అడుక్కుంటున్నాడు ''ఎవరికెవరు ఈ లోకంలో, ఎవరికి ఎరుక!'' అంటూ.

ఈసారి నెమ్మదిగా లేచాడు జగన్నాథం. ''ఒరేయ్ అనంతూ చీకటి పడుతోందిరా నేను వెడతాను. మనం మనకోసం చేసుకుంటే మనతోనే అంతరించిపోతుందని, ఇతరులకు చేస్తేనే శాశ్వతంగా వుంటుందని ఎన్నో చేశాం! ఏం మిగుల్చుకున్నాంరా, చివరకు బాధతప్ప. ప్చ్... పోన్లే... ఇప్పుడేం చేయగలం. ఇంద రా! ఈ రెండు చుట్టలు నువ్వుంచుకో!'' జేబులోంచి రెండు చుట్టలు తీసి అనంతయ్యగారి చేతిలో వుంచి పక్కనే వదిలిన చెప్పులు తొడుక్కుని నడిచాడు.

ఇప్పుడు అనంతయ్యగారి మొహం జగన్నాథంవైపు తిరిగి లేదు. వుంటే జగన్నాథా



నికి కనబడి వుండేవి అనంతయ్యగారి కళ్లల్లో నీళ్లు.

ఆయన తిరిగి కళ్లు తుడుచుకుని చూసే సరికి జగన్నాథం లేడు. చీకట్లో కలిసిపోతూ అతని ఆకారం మాత్రం దూరంగా కనబడింది. ''నిన్ను వదిలి నేను ఒక్కడినీ ఎక్కడికి వెడతానురా? నువ్వు ఒంటరివి ఎప్పటికీ కాదు!'' అని చెబుతున్నట్లు జగన్నాథం వెళ్లిపోతూ ఇచ్చిన చుట్టలు అతని గుర్తుగా, అనంతయ్యగారి చేతుల్లో వున్నాయి.

☆ ★ ☆

''ఎవడి తిండి ఎవడు తింటున్నాడు? మనల్ని అడగడానికి?''

''అబ్బ! నువ్వూరుకోవే! నాన్నకి నేను చెబుతానన్నానుకదా! నువ్వు ముందు అన్నం తిను''

''ఊహూ! నేను తినను. ముందు ఆయనతో చెప్పిరండి, తర్వాతే తిండి''

''కంచాల దగ్గర గొడవెందుకు? పార్వతీ, నేను చెబుతానన్నానుగదా!'' అనునయంగా ఆమాట అనడం నారాయణ మూర్తిది పదోసారి.

''రేపటినుంచి మీనాన్నకి ఇంత తిండి పెడతాం, అంతవరకే, ఇంకే విషయంలోనూ ఆయన మాటలాడడానికి వీలులేదు! వింటున్నారా!'' అడిగింది పార్వతి నారాయణమూర్తిని.

తమ మాటలు మావగారికి విన్పిస్తున్నాయని ఆమెకు తెలుసు.

''అబ్బ, అన్నం తినిచావవే! ఇంటికొచ్చినప్పటినుండి మీ ఇద్దరిమధ్యా నేను చస్తున్నాను. ఏళ్లొచ్చిన ఆయనకీ చెప్పలేను. నోరున్న నీకు చెప్పలేను. రేపటినుండి అసలు ఇంటికే రానులేవే! పీడ వదుల్తుంది'' కోపంగా తినే తినే కంచంలో చెయ్యి కడుక్కుని లేచిపోయాడు నారాయణమూర్తి.

''మీరు ఎందుకు ఇంటికి రాకపోవడం, ముందు ఆ జగన్నాథాన్ని రావద్దని చెప్పండి. నిన్న ఎంతెంత మాటలు అన్నాడో మీకు తెలుసా? మీ నాన్నతో ఒకటే చెప్పడం. అదీ మనమీద. అసలిదంతా మీ నాన్న ఇచ్చిన అలుసేకదా! ఈయన ఏమేం చెబితే ఆయన అలా మాట్లాడాడో? మన గురించి అగౌరవంగా మాట్లాడిన మనిషి మనింటికి రావడానికి వీల్లేదు'' కరాఖండిగా ఎగేసి తెగనరికినట్లు చెప్పింది పార్వతి. పక్కనే వరండాలో కూర్చుని చుట్ట అంటించుకోబోతున్న అనంతయ్యగారు శిలలా వుండిపోయారు.

''ఏమిటీ లోకం? ఏమిటీ తీరు? తన తరం వాళ్లు కనీ వినీ ఎరుగని రీతిలో నడుస్తోంది లోకం. కన్న తండ్రయినా ఒకటే తీరు. కట్టుకున్నవాడి తండ్రయినా ఒకటే తీరు. అసలు ఇప్పటి తరం వాళ్ల ఆలోచనా విధానం ఏమిటి? వయసు పైబడ్డ వాళ్లందరూ ఏమయిపోతారు? వయసు రాగానే చచ్చిపోలేరుకదా! భగవంతుడు తీసుకు వెళ్లిపోయేవరకు బ్రతకాలికదా!'' ఆయన ఆలోచనలింకా పూర్తికాలేదు.

''ఏమిటి నాన్నా ఈ పని. ఆ జగన్నాథం వచ్చి ఏదో అన్నాట్ట దాని గురించి నీ దగ్గర! అతనికెందుకు మన గొడవ వస్తే వచ్చాడు...'' కొడుకు మాటతో తిరిగి ఆలోచనల్లోంచి ఈ లోకంలోకి వచ్చాడు అనంతయ్యగారు. తల తిప్పి కొడుకేసి చూశాడు

నెమ్మదిగా!

"విన్నావుగా! అది అన్నం కూడా తినడం మానేసి కూచుంది. నేనెవరికీ చెప్పలేక ఛస్తున్నాను. చూడునాన్నా. నువ్వు ఏదడిగినా కాదనడంలేదుకదా!" కొడుకు మాటలు మౌనంగా వినసాగారాయన.

"నాన్నా! నువ్వేమీ అనుకోకుగానీ, ఈ రోజునుంచి ఆ జగన్నాథాన్ని మనింటికి రావద్దని చెప్పు!" చెప్పదలచుకున్నది చెప్పేసి నట్టు ఇంట్లోకి వెళ్లిపోయాడు నారాయణ మూర్తి.

కొడుకు మాటలు విని మనసులో అనుకున్నారు అనంతయ్యగారు. "పరిస్థితిని గ్రహించడానికి, ఒప్పుకోవడానికి మనిషికి ధైర్యం కావాలి. అది తన కొడుక్కి ఎక్కడనుంచి వస్తుంది? ఎంతయినా వాడు పెళ్లాంచాటు మొగుడన్న మాట అక్షరాలా ఋజువుచేశాడు. పైగా ఏమిటన్నాడు? ఏద డిగినా కాదనలేదా? ఏదడిగినా కాదనలేదూ! రెండు చట్టలు కావాలని అడిగితే తేలేకపోతు న్నాడు. లోకం దృష్టిలో తనకు కొడుకున్నా డు. కానీ తనతో ఏమీ మాట్లాడడు. కోడలు వుంది. కనీస గౌరవం కూడా ఇవ్వదు.

మనవడు వున్నాడు. కనీసం దగ్గరకు రాడు. వచ్చినా కోడలు రానీయదు. ఉన్న భార్య చనిపోయింది. నమ్ముకున్న కాలు, చెయ్యి పడిపోయాయి.

చివరికి జీవితంలో మిగిలిన ఆశ. స్నేహి తుడు జగన్నాథం ఒక్కడే! ఇప్పుడు అతడు కూడా ఇంటికి రాకూడదు.

ఓ భగవంతుడా ఎందుకయ్యా ఈ జీవితం? ఇంకా ఎందుకు? దయచేసి తీసుకె ళ్లిపోవయ్యా భగవంతుడా! తీసుకుపో!" మౌనంగా రోదించసాగారాయన. "ఇంకా ఎందుకీ బ్రతుకు? ఎవరికోసం బ్రతకాలి?" జీవితంలో అంతవరకు రాని ఆలోచన అనంతయ్యగారికపుడు వచ్చింది. అంతేగాని

## పెళ్లి

"ఏమండీ! అబ్బాయికి ఉద్యోగం వచ్చిందికదా! ఇహ పెళ్లి చేసేద్దామండీ!"

"ఏం. ఇప్పుడేమంత తొందర వచ్చిందనీ?"

"హు! అబ్బాయి పెళ్లికి మీరెందుకిలా అడ్డుప డుతున్నారో నాకర్థంగావడంలేదు"

"నాలా కాకూడదనే..."

— బి.వి.యస్. బాబు(తెనాలి)



కొడుకు, కోడళ్ల ప్రవర్తనకు ఆయనకు ఆగ్రహం కలగలేదు. ఆయనకు తెలుసు. "ఆగ్రహం బలహీనతతో ప్రారంభమై పశ్చాత్తాపంతో అంతమవుతుందని"

అయినా తన కొడుకు ఎంతో సులభంగా చెప్పేశాడు. "జగన్నాథాన్ని ఇంటికి రావద్దని చెప్పమని!" ఎంత విశ్వాస ఘాతకుడు కొడుకు.

తనకీ, తన కుటుంబానికి ముఖ్యంగా నారాయణమూర్తి జీవితానికి ఎంత మేలుచేశాడు జగన్నాథం.

జగన్నాథం నిజంగా ఉత్తముడు కాబట్టే ఎన్నిసంవత్సరాలైనా ఏ ఒక్కరోజూ తను చేసిన సహాయం గురించి తలంచుకుని కూడా ఎరగడు. అలాంటి ఉత్తముడిని ఇంటికి రావద్దని చెప్పాలా?...

తన కొడుకెంత నీచుడు! అన్నీ మరచిపోయి విశ్వాస ఘాతకుడిలా తయారయ్యాడు.

అనంతయ్యగారి ఆలోచనలు కొన్నాళ్ల క్రితం జరిగిన సంఘటనలవైపు మళ్లాయి. ఆరోజు తను ఎలా మరచిపోగలడు!

ఆరోజు...! సంపదకోసం సుగుణాన్ని, అధికారంకోసం స్వేచ్ఛను, కాదనుకున్నట్లు భవిష్యత్తుకోసం బిడ్డల్ని కాదనుకుని వుంటే! నిజంగా ఆరోజు ఏం జరిగేది?"

☆ ★ ☆

ఆరోజు! చిన్నగా వర్షం పడుతోంది. చీకట్లు ముసిరేవేళకు నారాయణమూర్తికి అకస్మాత్తుగా కడుపులో పోట్లు మొదలయ్యాయి.

అనంతయ్యగారు స్కూలుపనిమీద పారుగూరు వెళ్లారు. అన్నపూర్ణకి ఏం చెయ్యాలో తోచడంలేదు. "ఏరా మూర్తీ, ఎక్కువగా వస్తున్నావేమిటిరా?" ఆత్రంగా అడిగిందామె.

"ఔనమ్మా! అబ్బా!..." విలవిలలాడుతున్నాడు మూర్తి.

"కాస్త ఓపిక పట్టరా! నాన్న వచ్చేస్తారు. రోజూ ఈ పాటికి వచ్చేసేవారా! ఈ రోజు ఎందుకాలస్యం అయిందో ఏమో!" గుమ్మంవైపే చూస్తూ ఆందోళనగా అందామె.

"అమ్మా! భరించలేనమ్మా! అబ్బా!" మరింత మెలికలు తిరిగిపోతూ బాధపడసాగాడు మూర్తి.

ఈలోగా మళ్లీ "అమ్మా! అబ్బా! చచ్చిపోతేనే! ఈ నెప్పి... నావల్ల... కాదే!" బాధ భరించలేక వుండచుట్టుకుపోసాగాడు.

అన్నపూర్ణ తిరిగి వీధిగుమ్మం దగ్గరకు నడిచింది. ఎవరినైనా సాయం పిలుద్దామని. కానీ కుండపోత వర్షంతో ఎవరిని పిలిస్తే ఎవరొస్తారు?

వచ్చినా ఏం చేయలరు?

ఆసుపత్రి ఇంటికి సుమారు పది మైళ్ల దూరం.

ఇంకొకడు పడే బాధ చూడలేక వీధిలోకి వచ్చి పక్కింటిలో కాపురం వుంటున్న జట్కా బండి నడిపే వెంకటాద్రిని పిలిచింది. "వెంకటాద్రీ! ఒరేయ్ వెంకటాద్రీ!" అని.

"ఆ! వత్తన్నానమ్మా!" రెండు నిమిషాలలో ఆ హోరు వర్షంలో కంబళి కప్పుకుని తన ఇంట్లోంచి బయటకు వచ్చాడు వాడు.

"ఒరేయ్! వెంకటాద్రీ. అబ్బాయిని త్వరగా ఆసుపత్రికి తీసుకెళ్లాలి. బండి

కట్టరా!''

"ఇప్పుడా? అదేంటమ్మా! వర్షం వస్తే వాగులు పొంగుతాయి కదమ్మా! తవకి తెలవ్ది ఏముందమ్మగారూ! ఇప్పుడు నాను రాలేనమ్మా! చమించండి!'' తిరిగి వర్షంలో తడుసుకుంటూ వెనక్కి వెళ్లిపోయాడు వాడు.

వర్షం మరింత హెచ్చింది. దానికి తోడు విపరీతమైన గాలి. ఎక్కడా భర్త జాడే లేదు. తిరిగి ఇంట్లోకి వెడుతున్న అన్నపూర్ణకి దూరంగా కనబడిందొక ఆకారం గొడుగుతో వస్తూ.

ఆ వర్షంలో లీలగా కనబడ్డ ఆకారం తిన్నగా అన్నపూర్ణ ఇంటిదగ్గర ఆగి, ఇంట్లోకి నడిచింది గొడుకు మడిచి పక్కన పెట్టి.

"ఎవరూ? జగన్నాథం అన్నయ్యా! మూర్తి ఇందాకటినుంచి ఒకటే బాధపడిపోతున్నాడయ్యా! కడుపులో పోట్లు మళ్లీ మొదలయ్యాయి. సమయానికి ఆయన లేరు. నాకు భయం వేస్తోందన్నయ్యా! నా కొడుకుని కాపాడన్నయ్యా!'' ఆర్తంగా వేడుకోసాగింది అన్నపూర్ణ జగన్నాథాన్ని.

నారాయణమూర్తి మంచం మీద మెలికలు తిరిగిపోసాగాడు.

"ఏరా నారాయణా! ఏమయిందిరా!'' పక్కనేకూర్చుంటూ అడిగాడు జగన్నాథం.

"అబ్బా! మావయ్యా! నెప్పి భరించలేను!'' నెమ్మదిగా ఏడవసాగాడు మూర్తి.

"చూడమ్మా! వీడ్ని ఆసుపత్రికి తీసుకెళ్లాలి. వీడికి ఆ అపెండిసైటిస్ ఆపరేషన్ చేయించాలని ఎన్నిసార్లు చెప్పినా ఆ అనంతుగాడు వినడు. నువు ఇంట్లోనే వుండు. వాడు వచ్చినా వస్తాడు ఈ వర్షంలో. ఎవరం లేకపోతే కంగారు పడతాడు. వీడ్ని నేనాసుపత్రికి తీసుకువెడతాను!''

"కానీ! అన్నయ్యా! ఎలా తీసుకెళ్తాం. వెంకటాద్రి బండి కట్టనంటున్నాడు. ఇందాకే అడిగాను'' చెప్పింది అన్నపూర్ణ.

## కీడులో మేలు!



*17వ శతాబ్దంలో, ఇంగ్లాండులో ప్లేగువ్యాధి విజృంభించింది. వేలాదిమంది జనం మరణించారు. వారిని వూల్ గుడ్డల్లో చుట్టి ఖననం చేయాలని బ్రిటిష్ పార్లమెంట్ ఆంక్ష విధించింది! ఆ సమయంలో ఇంగ్లాండ్‌లో, హీనస్థితిలో వున్న ఉన్ని పరిశ్రమ పార్లమెంట్ ఆజ్ఞవల్ల తిరిగి పుంజుకుంది!*

— కొడిమెల

బయట వర్షం అసలు తగ్గలేదు. ఎక్కడో పిడుగు పడ్డ శబ్దం గాలి రివ్వున వీచసాగింది. ఆకాశం పెద్దగా ఉరమసాగింది.

''నువ్వుండమ్మా! కంగారుపడకు. నేను ఇప్పుడే వస్తాను'' తిరిగి వర్షంలో బయటకు నడిచాడు జగన్నాథం.

అతను వెంకటాద్రి ఇంటివైపు నడిచాడు. ఐదు నిమిషాలలో గుర్రంబండి కట్టి తనే నడుపుకుంటూ వచ్చాడు జగన్నాథం.

''వాడు రానన్నాడమ్మా! కావలిస్తే బండి తీసుకెళ్లమన్నాడు వాడు'' మొత్తం తడిసిపోయి వున్నాడతను.

త్వరగా నారాయణని తీసుకురామ్మా! ఆసుపత్రికి తీసుకువెడతాను'' అంటూ అన్నపూర్ణకు సహాయంగా తనుకూడా నారాయణమూర్తిని సాయం పట్టి బండిలోకి చేర్చాడు. అతను తడిసిపోకుండా బండి వెనకాల దుప్పటి అడ్డంగా కట్టారు.

తర్వాత ''జాగ్రత్తగా వుండమ్మా!'' అని చెబుతూ బండిని నడిపించాడు. వెళ్లే ముందు చెప్పింది అన్నపూర్ణ ''అన్నయ్యా! నీ సాయం మరచిపోం! నే చచ్చి నీ కడుపున పుడతానన్నయ్యా!''

నారాయణమూర్తి బాధతో విలవిలలాడుతూనే వున్నాడు.

ఆ హోరు వర్షంలో, ఈదురుగాలిలో తడుస్తూ గుర్రపుబండిని వేగంగా నడిపించుకుంటూ పోసాగాడు జగన్నాథం.

సుమారు ఐదారు మైళ్లు ముందుకు వెళ్లాక దారిలో ఎదురయ్యాడు అనంతయ్య సైకిల్‌మీద వస్తూ! మొత్తం తడిసి ముద్దయిపోయి వున్నాడు.

''ఒరేయ్! అనంతూ!'' పిలిచాడు బండిని ఆపి జగన్నాథం.

''ఎవరూ! ఏరా జగన్నాథం. ఈ వర్షంలో బండిలో ఎక్కడికిరా బయల్దేరావు?–'' ఆత్రంగా అడిగాడు అనంతయ్య సైకిల్ ఆపి క్రిందికి దిగుతూ.

''మీ నారాయణకి మళ్లీ కడుపులో పోట్లు మొదలయ్యాయిరా! అందుకే ఆసుపత్రికి తీసుకుని వెడుతున్నాను. పాపం అన్నపూర్ణ నీకోసం ఒక్కత్తీ ఎదురుచూస్తుంటుంది. మవ్వెళ్లరా! నేను చూపించి తీసుకొస్తాను! మొహంమీద పడుతున్న వాన జల్లుని తుడుచుకుంటూ అన్నాడు జగన్నాథం.

ఆ మాట వినగానే అనంతయ్య ''అయ్యో!'' అంటూ సైకిల్‌ని పక్కనే వున్న ''యాజులుగారి'' ఇంటిదగ్గర ఆపి తనుకూడా బండెక్కాడు.

అతని ముఖంలో కొడుక్కి ఏమవుతుందో అనే ఆత్రం స్పష్టంగా కనబడసాగింది.

''కంగారు పడకురా అనంతూ! తగ్గిపోతుందిలే!'' వేగంగా జట్కాని నడుపుతూ అన్నాడు జగన్నాథం''

మరో గంట తర్వాత జట్కా ఆసుపత్రి దగ్గర ఆగింది.

అప్పటికి కాస్త వర్షం కూడా తగ్గింది.

ఇద్దరూ నారాయణ మూర్తిని జాగ్రత్తగా తీసుకువెళ్లి ఆసుపత్రిలో పడుకోబెట్టాక చెక్‌చేసి చెప్పాడు డాక్టర్. 'అపెండిసైటిస్ ముదిరిందండీ! వెంటనే ఇరవై నాలుగ్గంటల లోగా ఆపరేషన్ చేయాలి. లేకపోతే ప్రమాదం. త్వరగా ఈ మందులు, రెండువేల రూపాయలు తీసుకురండి' మందుల చీటీ

రాసి చేతిలో పెడుతూ చెప్పాడు.

ఆ మాట వినగానే అనంతయ్యకు షాక్ కొట్టినట్లయింది. రెండువేలు ఎక్కడ్నించి తేవాలి! కొడుకుని ఆసుపత్రిలో జాయిన్ చేసి దగ్గరున్న కొద్దిపాటి డబ్బుతో డాక్టర్ రాసిచ్చిన మందులు కొనిచ్చి, డబ్బు తెస్తామని బయటకు కదిలారిద్దరూ!

"నువ్వు కంగారుపడకురా అనంతూ! నేనున్నాగా!" అన్నట్లు స్నేహితుడి భుజంమీద చెయ్యివేసి ముందుకు నడిపించసాగాడు జగన్నాథం ఆలోచిస్తూ. ఆర్థికంగా తనకంటే అనంతయ్య వెనుకబడి వున్నాడనే విషయం జగన్నాథానికి తెలుసు. ఇప్పుడు అనంతయ్య రెండువేలు ఎక్కడనుంచి తేగలడు. అలా ఆలోచిస్తూ కూచుంటే ఇక్కడ మనిషి ప్రాణాలకే నష్టం. ఇరవై నాలుగ్గంటలలో ఆపరేషన్ జరగాలి!

తిరిగి బండిమీద ఇద్దరూ ఊరుచేరారు. అనంతయ్యను ఇంటి దగ్గర దింపేసి తను కదిలాడు జగన్నాథం. వెంకటాద్రి జట్కా తీసుకెళ్లిపోయాడు వచ్చి.


▶ ◆ ◀

ఆ రాత్రంతా ముసురుపట్టిన ఆకాశంలాగే వుంది అనంతయ్య మనసు. అప్పటికే తనకు తెలిసున్న కరణంగారిని, మున్సబుగారినీ, తనకు సుపరిచితమైన దూరపు చుట్టం యాజులుగారినీ కూడా అడిగాడు. కానీ నిమిషాల ప్రకారం అంత డబ్బెక్కడ దొరుకుతుంది. కావాలంటే రెండు రోజుల లోపల ఇవ్వగలనన్నారు యాజులుగారు. మిగతావాళ్లనుంచి ఆ మాటా రాలేదు.

ఆ పరిస్థితుల్లో దేవుడే దిక్కనిపించాడు అనంతయ్యకు. అలాగే దేవుడిలా వచ్చాడు జగన్నాథం మర్నాటి ఉదయమే.

"ఒరేయ్! అనంతూ రారా! ఆలస్యం అయింది. కదులు. అబ్బాయి దగ్గరకు వెడదాం!" అన్నాడు వస్తూనే.

నిస్పృహగా చూశాడు అనంతయ్య. "ఎ



క్కడికిరా కదిలేది. చిల్లిగవ్వ లేదు చేతిలో. రెండువేలు తెమ్మన్నాడు డాక్టర్. ఎక్కడినుంచి తేగలను!'' అన్నాడు.

''ఫరవాలేదులేరా! నేను తెచ్చానుకానీ! త్వరగా తెములు!''

''నీకెక్కడిదిరా అంత డబ్బు! రాత్రికి రాత్రి ఎక్కడ పుట్టించావు'' కుర్చీలోంచి లేచి బట్టలు వేసుకుంటూ అడిగాడు అనంతయ్య.

''నీకు తెలియనిదేముందిరా నా దగ్గర. ఆ ఊరి చివర అర ఎకరం పొలం కోమటిశెట్టి దగ్గర తాకట్టు పెట్టానురా!''

మరి నీకెలా గడుస్తుందిరా? బట్టలు కట్టుకుని వీధిలోకి నడుస్తూ అన్నాడు అనంతయ్య.

''నాదేముందిరా! కట్టుకున్న భార్య పోయింది. నాకెవరురా? పిల్లా? జెల్లా? నీలాంటి స్నేహితుడింట్లో నాకో ముద్ద దొరకకపోదులేరా!''

అనంతయ్యకు నోట మాట రాలేదు. కోరకుండానే పరుల కష్టాలలో భాగం పంచుకోవడం ఉత్తమ స్వభావం. అటువంటి ఉత్తముడు తన స్నేహితుడు కావడం తను పూర్వజన్మలో చేసిన అదృష్టం.

''ఒరేయ్! జగం, నీ ఋణం ఎలా తీర్చుకోమరా!'' అతి కష్టంమీద నోరు పెగల్చుకుని అన్నాడు జగన్నాథం.

''ఛ! పోరా, ఋణమా, పాడా నడవరా. ముందు ఆసుపత్రికెళ్లే పనిచూడు'' తొందరపెట్టాడు జగన్నాథం.

ఇద్దరూ ఆసుపత్రికి చేరుకునేసరికి ఆపరేషన్‌కి ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి ఆసుపత్రిలో.

జగన్నాథం తన జీవనాధారం అయిన అరఎకరం పొలం తాకట్టు పెట్టిన డబ్బు రెండువేలు కట్టాక ఆపరేషన్ పూర్తయింది.

''ఎదుటివాళ్లు ఆపదలో వున్నారనుకుని చేసే సహాయం విలువలేనిది. తన బాధ్యత అనుకుని చేసేది విలువ కట్టలేనిది''

ఆ విషయం తెల్సు కనుకనే తన సొంత బాధ్యతగా భావించి ఆ పని చేశాడు జగన్నాథం. వారం రోజుల్లో కోలుకున్నాడు నారాయణమూర్తి. తరువాత అనంతయ్య కొడుకు పుట్టిన రోజున ఒక జత బట్టలు పెట్టించాడు జగన్నాథానికి. ఋణం తీర్చుకోలేకపోయినా కనీసం విశ్వాసం చూపించాడు అనంతయ్య. ఆ విశ్వాసం అతని గుండెల్లో అలాగే వుండిపోయింది. అందుకే ఎంత ముసలి వయసొచ్చినా పరంధామయ్యను మరిచిపోలేక పోతున్నాడు అనంతయ్య.

అది అతని కృతజ్ఞత.

విశ్వాసం చూపించకపోగా అతని ఉనికినే సహించలేకపోతున్నాడు నారాయణ. అది అతని కృతఘ్నత. మరి కాల మహిమ అంతేకదా!

▶ ◆ ◀

తెలతెలవారుతుండగా మగతగా మెళకువ వచ్చింది. అనంతయ్యగారికి నెమ్మదిగా.

కళ్లు తెరిచేసరికి ఎదురుగా జగన్నాథం.

''ఒరేయ్! అనంతూ! నేను వెదుతున్నారా!''

''ఎక్కడికిరా?'' మగతలోనే అన్నారు అనంతయ్యగారు లేవకుండానే.

"నీ కొడుకు చేత నువ్వు మాటలనిపించుకోవడం నాకిష్టం లేదురా! అందుకే దూరంగా వెళ్లిపోతున్నారా! ఇంకెప్పుడు రానులే!"

"అదేవిట్రా అలా అంటావు? నాకు ఈ లోకంలో నువ్వు తప్ప ఇంకెవరున్నార్రా! నువ్వా నన్ను వదిలేసి వెళ్లిపోతావా?" బాధగా అడిగారు అనంతయ్యగారు.

"నేనెక్కడున్నా, నా మనసు నీ దగ్గరే వుంటుందిరా! నా జ్ఞాపకంగా ఈ చేతికర్ర నీ దగ్గర వుంచుకో!"

చల్లటి నీళ్లు మీద పడేసరికి మగతనుంచి మెలకువ వచ్చింది అనంతయ్యగారికి.

"జరిగిందంతా కలా?" అనుకున్నారాయన నెమ్మదిగా లేస్తూ.

ఎదురుగా కళ్లాపు జల్లుతున్న కోడలు. కావాలనే బయట పడుకున్న తనమీద కళ్లాపునీళ్లు జల్లిందని గ్రహించారు.

నెమ్మదిగా లేచి కాలకృత్యాలు తీర్చుకుని బయటకు నడిచారాయన కాలు, చెయ్యి బలవంతంగా వంచుకుని.

పది అడుగులు కూడా వేయలేదు ఆయన. ఎదురుగా పదిమంది వ్యక్తులు నడచిరావడం కనిపించింది. ఎవరినో 'పాడె' మీద మోసుకొస్తున్నారు.

అనంతయ్యగారి మనసు ఎందుకో కీడు శంకించింది. ఆయన శంకించే కీడుని నిజాన్ని చేస్తూ ఎదురుగా వస్తున్న పరమహంసగారన్నారు అనంతయ్యగారితో.

"అనంతయ్యగారూ! నిన్నరాత్రి పదకొండు గంటలకు జగన్నాథంగారు పరమపదించారు. ఆయన చనిపోతూ ఆయన చేతికర్ర, ఆయన ఆఖరి సంపాదలో మిగిలిన ఈ యాభై రూపాయలు మీకు ఇవ్వమన్నారు" చేతిలోని కర్రను, డబ్బును అనంతయ్యగారికి అందించి ముందుకు కదిలారాయన. ముందు వెడుతున్నజనంలో కలిసిపోయారు.

"అందుకే తెలతెలవారుతుండగా కలలో

## స్వాతంత్ర్యం

"డాడీ! మనకు స్వాతంత్ర్యం ఎప్పుడు వచ్చింది?"

"ఉహూ! మనకింకా రాలేదు"

"మా మాష్టారు వచ్చిందని చెప్పారుగా?"

"అది దేశానికిలే"

— బి.వి.యస్. బాబు(తెనాలి)



కి వచ్చినట్లనిపించింది జగన్నాథం'' ఆ మాట విన్నాక అనంతయ్యగారికి లోకం అంతా శూన్యంగా అన్పించింది. నెమ్మదిగా కాలూ, చేయి ఈడ్చుకుంటూ ముందుకు కదలబోయారు ఆయన. వెనుకనుంచి కోడలు మాటలు విన్పించాయి. ''పీడ విరగడయింది! ఇంక ఈ శని ఎప్పుడు విరగడవుతుందో!''

ఒకసారి కోడలివంక చూశారాయన. ఆమె ఇంకా మాటాడుతూనే వుంది.

ఆమె మాటలు వింటూ కదిలారాయన తిన్నగా స్మశానంవైపు.

ఆయన స్మశానం దగ్గరకు వెళ్లేసరికి చితికి నిప్పు అంటుకుని జగన్నాథం శవం సగానికి పైగా కాలిపోయింది.

ఎర్రని మంటలలో ఆత్మీయుడి శరీరం కాలిపోతుంటే తనే దహించుకుపోయినట్లు అనిపించింది అనంతయ్యగారికి.

స్మశాన పక్కన కొంచెం దూరంగా వున్న గుళ్లోంచి భగవద్గీత వినబడుతోంది.

''పార్థనై వేహనాయుత్ర వినాశస్తి విద్యతే

నహి కళ్యాణ కృత్ కృచ్చి ద్దుర్గతింతాత గచ్ఛతి...''

''అర్జునా! మంచి కార్యములొనర్చినవాడికి పునర్జన్మ వుండదు. అతని ఆత్మ దుర్గతి పొందదు. లోకమందు కోరినను అటువంటి జన్మ అందరికీ లభ్యముకాదు. లభించిన కొద్దిమందీ దైవస్వరూపులు''

భగవద్గీత వింటూ చితిమొత్తం కాలేవరకు అక్కడే వుండిపోయారాయన. తనపట్ల, తన కుటుంబంపట్ల జగన్నాథం చూపించిన ప్రేమ, ఆప్యాయత, స్నేహాన్ని గుర్తుచేసుకుని రెండు కన్నీటి బొట్లు విడిచారాయన. ఒక విధమైన వైరాగ్యం అలుముకుంది ఆయన మనసులో. తిరిగి కదిలారు. జీవితంలో ముందుకు వెళ్లలేని మనిషి వెనక్కు వెళ్లవలసిందేనని తెలుసు.

అయినా ఆయన వెనక్కి ఇంటివైపు నడవలేదు. ముందుకు నడిచారు. ఎక్కడికో తెలియదు. అయినా నడవసాగారు. తనకి తోడు ఎవరూ లేకపోయినా, తన స్నేహితుడు చనిపోతూ అందించిన చేతికర్ర సహాయంతో నడుస్తున్నారాయన ఇప్పుడు.

ఆయన లాల్చీ జేబులో జగన్నాథం ఆఖరిసారిగా ఇచ్చిన చుట్ట, యాభైనాలుగు రూపాయల చిల్లర అలాగే వున్నాయి.

అది స్నేహితుని జ్ఞాపకార్థం అలాగే వుంచారాయన.

ఎల్లప్పుడూ తన స్నేహితుడు తన దగ్గరే వున్న అనుభూతి పొందుతూ నడుస్తున్నారు అనంతయ్యగారు ఈసారి. మనసులో మాత్రం దేవుడ్ని ప్రార్థించసాగారు. ''దేవుడా! ఈ ప్రపంచంలో ఏ రక్త సంబంధం శాశ్వతంకాదని నేను తెలుసుకున్నానయ్యా! ఈ వృద్ధాప్యం పైనబడ్డ నాబోటివాళ్లని కరుణ చూపించి దయచేసి చంపెయ్యవయ్యా! నీ సాన్నిధ్యం దొరక్కపోయినా కనీసం నరకంలోనైనా హాయిగా బతుకుతాం. కనికరించి కాపాడవయ్యా! మా శరీరాలని చంపి మా ఆత్మల్ని కాపాడు స్వామీ! కాపాడు...!'' ఆయన 'మనసు' ఆ మాటలని 'వేదం'లా వల్లించసాగింది.

కలవను'' అన్నాడు.

''ఇక్కడ మాకో ఇంజనీర్స్ క్లబ్ వుంది. అక్కడ గ్రూప్ ఎంజాయ్‌మెంట్ వుంటుంది'' అంటే ఏదో ఆటాపాటా అనుకున్నా.

''ఈరోజు నాతో క్లబ్‌కి రా'' అన్నాడు.

సంతోషంగా గెంతుకుంటూ రాత్రి 7 గంటలకు అతన్తో వెళ్లా. అక్కడి దృశ్యాలు చూసి అవాక్కైపోయాను. అంతా బాగా తాగి తూలుతూ ఆడా మగా తేడా లేకుండా ఒకర్ని ఒకరు ముద్దెట్టుకుంటూ సోలిపోతూ హత్తుకుపోతున్నారు.

''వెళ్లిపోదామండీ'' అన్నా. ఇంతలో ఓ సూటూ బూటువాలా వచ్చి నాతో చెయ్యి కలపబోయాడు.

''నేను శర్మ బాస్‌ని. నాకూ శర్మకీ భేదంలేదు'' అన్నాడు నా తటపటాయింపు చూసి.

''మీరు ఆయనకి బాస్‌కానీ నాకు కాదు'' అన్నా.

''కాస్త జాగ్రత్తగా మాట్లాడు. నా బాస్'' అన్నాడు నా భర్త.

నా భుజంపై చేయి వేస్తూ అన్నాడా బాస్ ''రా... డాన్స్ చేద్దాం. మీ జంకు పోతుంది.

''నేనేం డాన్సర్‌ని కాదు'' అతడ్ని తోసేసి పెద్దగా అరిచాను. అంతా నావైపు విచిత్రంగా చూస్తుంటే ''ఇంకొక్క క్షణం కూడా వుందు'' అని బైటపడ్డాను. ఇణటికి చేరామో లేదో ప్రక్క గదిలో ఆయన తాగుతుంటే ''చూడు, రోజులు మారాయి. వివిపి సొసైటీల ఇతర్ల భార్యన్ని ఎంజాయ్ చేయడం ఓ రివాజు. తప్పేం లేదు'' అన్న నా భర్త మాటలకి వళ్లుమండి ''మీరలాగే ఇంతో తోటి ఉద్యోగుల భార్యల్ని అనుభవిస్తారా?'' అన్నా.

''అవును''

అంతే నా నవనాడులు కుంగిపోయాయి. ఇక మాటలు మానేశా. ఆ తర్వాత గ్వాలియర్ అత్తగారింటికొచ్చి నాలుగు నెల్లైంది. ఇదిగో ఇప్పుడీ ఆత్మహత్య వార్త విని వచ్చా'' అంది.

సునీతాశర్మ చెప్పిన విషయమంతా నిజమేనని అంతా చెప్పారు.

చివరికి పోలీసులు ఈ నిర్ధారణకి వచ్చారు. ''పారిశ్రామిక నగరమైన సింగరౌలీలో ఒక దర్టీ కల్చర్ తొంగిచూస్తోంది. మృతుని ఫ్రెండ్స్ అతడి భార్య సునీతను అనుభవించాలని చూశారు. అతనుకూడా భార్యను చెడపడానికి ఇష్టపడలేదు మానసికంగా. కానీ ఫ్రెండ్స్ బలవంతం, చెడు సావాసాల ఫలితంగా ఎటూ నిర్ణయించుకోలేక ఆత్మహత్య చేసుకున్నాడు అసమర్థుడైన సునీల్‌కుమార్.

అసలిలా ఓ నిండు జీవితం బలి అవడానికి కారకులెవరు? నిండా ఏడాది పూర్తికాకుండానే పసుపు కుంకుమల్ని పోగొట్టుకుని జీవితాంతం కుమిలి ఏడ్వాల్సిందేనా ఆ స్త్రీ? చదువు సంస్కారం ఉన్న యువతి భర్త ఎలాంటి వాడైనా భరించాల్సిందేనా? ఇదేనా సమాజం, ఆమె తల్లిదండ్రులు, అత్తమామలు ఇచ్చే తీర్పు? మీరే ఆలోచించండి.

☆ ★ ☆